# మీ ఆలోచనలే మీ ప్రతిరూపాలు

– విజయం గొప్పది కాదు. ఆ విజయాన్ని సాధించినవాడు గొప్ప. బాధపడటం గొప్పకాదు, బాధను తట్టుకోవడం గొప్ప, బాంధవ్యాలు గొప్పకాదు, వాటిని నిలబెట్టేవాడు గొప్ప. మీ కోసం బతకడంలో మీ ఒక్కరికే ఆనందం. మిమ్ము ప్రేమించే వారి కోసం బతకడంలో మీ జీవితమే ఆనందంతో నిండి వుంటుంది.

– మాట అనేది, కంటిలో నలుసు కంటిని నలపకుండా తీయాలి. మనిషిని బాధపెట్టకుండా మాట వుండాలి. చెప్పవలసినవి సున్నితంగా చెప్పాలి. మనిషి మనసు అద్దం లాంటిది. దుమ్ముపడితే తూడవచ్చు. మనసు, అద్దం పగిలితే ఎంత ప్రయత్నించినా అతకదు. మాట మనుషులను దగ్గరకు చేస్తుంది. అదే మాట మనిషికి దూరం చేస్తుంది.

– పరిష్కరించలేని సమస్యంటూ ఏదీ ఉండదు. ఉండాల్సింది సరైన ఆలోచన, కాలాన్ని మార్పును అధ్యయనం చేసుకుంటూ సమస్యను అధిగమించే చాతుర్యం కలిగి వుంటే జీవితాశయం తాన్నై సాధించవచ్చును. జీవితం గొప్పగా ఎదగాలంటే సానుకూలంగా ఆలోచించడం నేర్చుకోవాలి. మన కోసం చేసేది మనతోనే పోతుంది. కాని ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచివుంటుంది.

– బతకడం వేరు, జీవించడం వేరు. బ్రతకడంలో ప్రాణం మాత్రమే ఉంటుంది. సంతృప్తి చెందిన జీవితంలో అనుభూతి ఉంటుంది. ఒదిగి వుండటం తెలిసిన వాళ్లకే ఎలా అధిపత్యం చేయాలో తెలుస్తుంది. అన్ని కోల్పోయినా ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు. అదొక్కటే ఉంటేచాలు మనం కోల్పోయిన వాటన్నింటిన తిరిగి దక్కించుకోవచ్చును.

– మనల్ని గుర్తించాల్సిన అవసరం ప్రపంచానికి లేదు. మనలో ఏముందో ప్రపంచం గుర్తించేలా చేసుకోవాల్సిన బాధ్యత మన మీదే వుంది. అపుడే అది మనకు జోహార్లు అర్పిస్తుంది. మీరు తప్పు చేసినపుడు మీ తపును ఒప్పుకోండి. ఆ విషయంలో ప్రశ్నించినపుడు వివరణ ఇవ్వండి. మీకు సందేహం ఏర్పడినపుడు విమర్శించకండి.

– ఎదుటివారి ఆలోచనల్ని గౌరవించకపోయినా పరవాలేదు. కాని అపహాస్యం చేయకండి. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక గొప్పతనం ఉంటుంది. మనకు దాన్ని చేసే గుణం ఉండాలి. అభినందించే మంచి మనసు కూడ ఉండాలి.

– మీరు చేరే గమ్యం, మార్గంలో ఎవరిని పూర్తిగా నమ్మకండి నిన్నుతప్ప. ఎవరి మీద ఆధారపడకండి. మీ ఆత్మవిశ్వాసంతో నడిచే సామర్థ్యం కలిగివుండాలి.

– పగిలిన అద్దాన్ని అతికించలేని అసహాయతను తలచుకొని రోధించటం కంటే సంస్కృతి నుంచి విసిరేసిన అద్దం అందాన్ని బ్రతుకునిండా నింపుకోవడమే జీవితం. జీవితమనే వృక్షానికి కాసే పండ్లు అధికారం, సంపద అయితే ఆత్మీయులు, స్నేహితులు ఆ వృక్షానికి వేర్లు లేకపోయినా చెట్టు బతుకుతుంది. కాని వేర్లు లేకపోతే బతకలేదు.

– మరచిపో, క్షమించు అన్న సూత్రం మానసిక శాంతికి దివ్యౌషధంగా పనిచేస్తుంది. మనల్ని అవమాన పరచిన వ్యక్తిపట్ల, మనకు కీడు చేసిన వ్యక్తి పట్ల, మన మనసులో చెడుభావం మసలుతూ ఉంటుంది.

– సంతోషమనేది నీవు కొనసాగించే సంబంధాల నుండో, నీవు చేసే ఉద్యోగం నుండో, నీ దగ్గర ఉన్న డబ్బు నుండో రాదు. అదీ మీ వద్దనే



ఉంటుంది. వేరే ఎక్కడ మీకు లభించదు.

-మీరు ఒకసారి ఓ ప్రయత్నం ప్రారంభించాక అది సఫలంగా ముగిసే వరకు, మీరు దాన్ని అంటిపెట్టుకుని వుండటం చాలా అవసరం. ప్రపంచంలో అనేక పర్యాయాలు ఎంతో మందికి చేతికి అందిన అవకాశాలు చేజారి పోవడానికి కారణం వారు. ఒకసారి అనేక పనులపైకి తమ దృష్టిని సారించడమే.

– మీరు చేయదలచిన కార్యంలో ఆత్మవిశ్వాసం కలిగివుంటుంది. ఆత్మవిశ్వాసం ఎప్పుడైనా సన్నగిల్లుతుందో అప్పటి నుంచే మీ ఓటమి ప్రారంభమైనట్లే. విజయం అనేది ఎపుడు ముగింపు కాదు. ఓటమి అనేది ఎపుడూ శాశ్వతం కాదు. ❐